ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీ శాఖ

లేఖ సంఖ్య. 8569/95/ఎస్.4, ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి గారి కార్యాలయము,
తేదీ: 28.2.1995

డాక్టర్ సి.ఎస్.రావు, ఐ.ఎఫ్.ఎస్.,
ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి

...

సర్క్యులర్ నెం. 2/95

విషయము:- ఉప అటవీ క్షేత్రాధికారులు మరియు అటవీ పరిరక్షకులచే నగదు చిట్టా నిర్వహణ గురించి ఉత్తరువులు జారీ చేయుట.

సూచన :- ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి 15.5.1991 తేదీ గల రెఫరెన్సు నెం.29709/91-ఎస్.4.

ఎ. పి. ఫారెస్టు డిపార్ట్‌మెంట్ కోడ్ సెక్షన్ 84 (కొత్తది) ప్రకారము ఉప-అటవీ క్షేత్రాధికారులకు రూ. 2,000/- అటవీ పరిరక్షకులకు రూ. 1,000/- అటవీ క్షేత్రములలో పనులు నిర్వహించుటకు గాను బయానాలు తీసుకొనుటకు అధికారము కలిగి యున్నారు. పై విధముగా బయానాలు తీసుకొని, పనులను నిర్వహించి వారు వారి యొక్క అటవీ క్షేత్రాధికారులకు నగదు చిట్టా తో పనుల ఆధారపత్రములు(work vouchers) తో పంపవలసియున్నది. పైన తెలిపిన ఉత్తర్వులలో సామాజిక ఉప అటవీ క్షేత్రాధికారులకు, అటవీ పరిరక్షకులకు బయానాలు ఇచ్చి పనులు నిర్వహించుటకు గాను ఉత్తరువులు జారీ చేయబడినవి. నగదు చిట్టాలు నిర్వహించుటకు, ఆధార పత్రములు తయారు చేయుటలో వారి వారి వలయ గణాధికారిచే తగు శిక్షణ ఇచ్చుటకు కూడా ఉత్తరువులు ఇవ్వబడియున్నవి. పై ఉత్తరువులు సామాజిక ఉప-అటవీ క్షేత్రాధికారులకు, అటవీ పరిరక్షకులకే కాక, అటవీ శాఖలోని అందరి ఉప-అటవీ క్షేత్రాధికారులకు, అటవీ పరిరక్షకులకు కూడ వర్తించునని ఇందువల్ల తెలుపడమైనది. కాబట్టి అందరి ఉప అటవీ క్షేత్రాధికారులు, అటవీ పరిరక్షకులు వారు వారి యొక్క నగదు చిట్టాను సరిగా నిర్వహించి ఆధార పత్రములను వారి వారి యొక్క అటవీ క్షేత్రాధికారులకు పంపవలయును. అందులో ఎవరికైన నగదు చిట్టా నిర్వహించుటకు గురించి గాని, ఆధార పత్రములు తయారు చేయుటకు గాని తెలియక పోయిన ఎడల వారి వారి సంబంధించిన గణాధికారిచే శిక్షణను పొందవలయును. వలయ గణాధికారి గారిచే శిక్షణము పొంది ఇంకను నగదు చిట్టా నిర్వహణ ఆధారపత్రములు తయారు చేయుటలో అశక్తులు ఉద్యోగములో కొనసాగుట సాధ్యము కాదు. అటువంటి అశక్తులపై నిబంధనల ప్రకారము తగు చర్యలు వెంటనే గైకొనవలయును. ఈ విషయములో అటవీ క్షేత్రాధికారులు పై ఉత్తరువులను అమలు చేయక పోయిన ఎడల వారిపై నిబంధనల ప్రకారము క్రియాపరమైన చర్యలు గైకొనబడును.

నగదు చిట్టాలు నిర్వహించుటలో ఆధార పత్రములు తయారు చేయుటలో తగిన శిక్షణ ఇప్పించుటకు ఆయా వలయ గణాధికారికి, ఆయా అటవీ సంరక్షణాధికారులు తగు చర్యలు గైకొనవలయును. ఈ ఉత్తరువులను అందరి ఉప అటవీక్షేత్రాధికారులకు, - అటవీ పరిరక్షకుల దృష్టికి తేసుకొని రావలయును.

సం/- డాక్టర్ సి. ఎస్. రావు,
ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి.

దీని ప్రతి. డిస్ట్రిబ్యూషన్ లిస్టులో వున్న అందరు అధికారులకు,
ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి కార్యాలయములో వున్న
ముఖ్య అటవీ సంరక్షణాధికారులకు,
నిలువ
జెడి.1 యొక్క నిలువ